సాక్షి ప్రకాశం

గురువారం ၊ 9 ၊ మే ၊ 2024



ఓటమి భయంతో వీధి నాటకం

ఒంగోలులో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలపై దొంగ పట్టాలు ఇచ్చారంటూ టీడీపీ అసత్య ప్రచారాలు చేస్తోంది. రూ.210 కోట్లతో భూమిని కొని మరీ పట్టాలు ఇచ్చారు. - 10లో..



కాపులకు చంద్రబాబు తీరని అన్యాయం

కాపులకు చంద్రబాబు తన హయాంలో తీరని అన్యాయం చేశారని దర్శి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శివప్రసాదరెడ్డి అన్నారు. - 8లో..

గరిష్ఠం/కనిష్ఠం
35/23

వాతావరణం

ఎండ తీవ్రత పెరుగుతుంది. వాతావరణం ఉక్కపోతగా ఉంటుంది. వడగాలులు వీస్తాయి.

న్యూస్‌రీల్

వర్షంతో ఉపశమనం

- జిల్లాలో 37 మండలాల్లో వర్షం
- ఉద్యాన వన పంటలకు నష్టం



నేలకొరిగిన ఉద్యాన వన పంట

ఒంగోలు సెంట్రల్: జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షం రైతులకు, ప్రజలకు ఊరట నిచ్చింది. డిసెంబర్ తర్వాత 2024లో కురిసిన మొదటి వర్షం కావటంతో భగ భగ ఎండలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు చల్లదనంతో ఊపిరి పీల్చుకున్నారు. జిల్లాలోని 37 మండలాల్లో వర్షపాతం నమోదైనట్లు వ్యవసాయశాఖ జేడీఏ శ్రీనివాసరావు తెలిపారు. ఉద్యాన వన పంటలు అరటి 152 ఎకరాలు, బొప్పాయి 40 ఎకరాల మేర, కొంత మొక్కజొన్న వర్షంతో పాటు వీచిన భారీ గాలులకు నెరకొరిగి దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనా వేశామని జిల్లా ఉద్యానశాఖ అధికారి వై గోపిచంద్ తెలిపారు. జిల్లాలో మంగళవారం రాత్రి 1260 మి.మీ వర్షపాతం నమోదైంది. ఆయా మండలాల్లో నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. మద్దిపాడు 130.6 మి.మీ, మార్కాపురం 98.4 మి.మీ, నాగులుప్పల పాడు 88.0, పుల్లల చెరువు 65.2, తర్లుపాడు 59.4, మర్రిపూడి 58.4, పొదిలి 52.4, పెద్దారవీడు 48.6, త్రిపురాంతకం 42.6, కొనకల మిట్ల 40.6, దొర్నాల 38.4, కనిగిరి 37.0, సంతనూతల పాడు 35.8, ముండ్ల మూరు 35.6, రాచర్ల 32.2, చీమకుర్తి 32.0, కొండపి 31.6, యర్రగొండ పాలెం 30.4, కురిచేడు 29.0, సీఎస్‌పురం 22.4, తాళ్లూరు 20.8, గిద్దలూరు 19.2, కొమరోలు 18.4, కంభం 16, వెలిగండ్ల 15.6, దర్శి 15.2, పెద చెర్లోపల్లి 14.8, దొనకొండ 13.0, బేస్తవారి పేట 12.6, పొన్నలూరు 12.4, ఒంగోలు 10.6, జరుగుమల్లి 9.8, పామూరు 9.4, టంగుటూరు 5.6, ఎస్ కొండ 3.6, కొత్తపట్నం 2 మి.మీగా ఉంది.

జిల్లాకు 8 మంది ట్రైనీ ఐపీఎస్‌లు



ట్రైనీ ఐపీఎస్‌లతో ఒంగోలు పార్లమెంట్ పోలీస్ అబ్జర్వర్ హసీబ్ ఉర్ రెహమాన్

ఒంగోలు సబర్బన్: కేంద్ర హోం శాఖ జిల్లాకు ఎనిమిది మంది ట్రైనీ ఐపీఎస్‌లను కేటాయించింది. ఈ మేరకు బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో వారు రిపోర్టు చేశారు. ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ విజయవాడలో బందోబస్తు విధుల్లో ఉండటంతో ఒంగోలు పార్లమెంట్ పోలీస్ అబ్జర్వర్, జమ్మూ కాశ్మీర్ డీఐజీ హసీబ్ ఉర్ రెహమాన్ వారికి ఎన్నికల విధులపై ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ట్రైనీ ఐపీఎస్‌లకు ఎన్నికల ప్రక్రియలో అనుసరించాల్సిన విధి విధానాలను, చేపట్టాల్సిన భద్రతా చర్యల గురించి తీసుకోవాల్సిన అంశాలను వివరించారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అధికారులు అనన్య అవస్థి, మీరా పీఆర్, ఎస్ అరుణ్ కుమార్, నిఖిల బసవరాజ్ పాటిల్, నిర్వాణ్ హన్స్, కునాల్ జైన్, కునాల్ ఉత్తమ్ ప్రోతే, లెఫ్టినెంట్ యోంటెన్ ఫంటో(ఆర్‌బీపీ) ఉన్నారు.

ఇక ఇంటి నుంచే ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్

ఒంగోలు సెంట్రల్: ఇకపై నిరుద్యోగులు, యువకులు ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద నుంచి కాక ఇంటి నుంచే చేసుకునే నూతన విధానాన్ని, ప్రత్యేక పోర్టల్‌ను ప్రభుత్వం అభివృద్ధి చేసినట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి టి.భరద్వాజ్ తెలిపారు. గతంలోలా ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్, రెన్యువల్ కోసం నేరుగా కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదని చెప్పారు. నేషనల్ కెరీర్ సర్వీస్ పోర్టల్ అనుసంధానంతో పది, ఇంటర్, డిగ్రీ, పీజీ ఉత్తీర్ణులైన వారు, నిరుద్యోగ యువత సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు అభ్యర్థులు www.employment.ap.gov.in అనే వెబ్‌సైట్ ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు.

కబోదీ.. ఇది కాదా అభివృద్ధి

పచ్చ కామెర్ల రోగికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది.. ముమ్మరంగా అభివృద్ధి పనులు సాగుతున్నా అవేవీ పచ్చ నేతలకు కనిపించవు. ఎల్లో మీడియాలో రోత రాతలు రాయిస్తూ ప్రభుత్వంపై బురదజల్లడమే పచ్చ దండు పనిగా పెట్టుకుంది. ఒంగోలు నగరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించినా అవేవీ లేదన్నట్టు పచ్చ మీడియా విషం చిమ్మడం.. అవే అబద్ధాలను టీడీపీ నేతలు ప్రచారం చేయడం పరిపాటిగా మారింది. పైప్ లైన్ పనులు చేస్తున్న ప్రదేశాలు లేదంటే ఎక్కడో కాస్త పెచ్చు లేచిన రోడ్లను క్లోజప్‌లో ఫొటోలు తీసి ఎల్లో మీడియాలో అచ్చేసి శునకానందం పొందుతున్నారు.

ఒంగోలు అభివృద్ధిపై పచ్చ నేతలు, ఎల్లో మీడియా అసత్య ప్రచారం

- నగరంలో రూ.115 కోట్లకు పైగా వెచ్చించి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం
- రూ.62.79 కోట్లతో సీసీ రోడ్లు, రూ.3.26 కోట్లతో 58 రోడ్లకు మరమ్మతులు
- 304 సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి రూ.47.21 కోట్లు వెచ్చించిన ప్రభుత్వం
- అయినా పచ్చ దండు రోత జనాల ఈసడింపు



రాజీవ్ గృహకల్ప 6వ లైన్‌లో సిమెంట్ రోడ్డు



ఒంగోలు సబర్బన్: భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నగరంలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. మౌలిక వసతుల కల్పనలో భాగంగా రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాలు వేగంగా చేపట్టారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రత్యేక దృష్టి సారించడంతో గత ఐదేళ్లలో నగర రూపురేఖలు మారాయి. గతంలో అడుగు కూడా వేయలేని ప్రాంతాల్లో నేడు సీసీ రోడ్లు దర్శనమిస్తున్నాయి. చిన్నపాటి వర్షానికే మునిగిపోయే ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడింది. ఇవన్నీ చూడలేని పచ్చ దండు నిత్యం అసత్యాలు ప్రచారం చేస్తోంది. ''పథకాలు ఇస్తే సరిపోద్దా.. రోడ్లేయలేదు.. కాలువలు కట్టలేదు'' అంటూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు టీడీపీ నేతలు ప్రయత్నించడం నగర వాసులకు వెగటు పుట్టిస్తోంది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సీసీ రోడ్లు ఉన్నచోటే మళ్లీ రోడ్లు వేసి ప్రజా ధనం బొక్కేశారన్న విషయం నగర వాసులు ఇంకా మర్చిపోలేదు.

అసత్యాలపై ''ఛీఛీ'' అంటున్న జనం: నగరంలో 3 లక్షలకు పైగా జనాభా దాటిపోయింది. అందుకుగాను ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాల కోసం నిధులు కుమ్మరించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత కేవలం 58 నెలల కాలంలో రోడ్ల అభివృద్ధి, డ్రెయిన్ల నిర్మాణాల కోసం దాదాపు రూ.115 కోట్లకు పైగా వెచ్చించారు. నగర పాలకల సంస్థ సాధారణ నిధులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన వివిధ పథకాలను సద్వినియోగం చేసుకొని నగరంలో విస్తృతంగా రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాలు చేపట్టారు. ఒంగోలు నగరంలో రోడ్ల నిర్మాణాలకు సంబంధించి 514 పనులు మంజూరు చేశారు. అందుకోసం రూ.62.79 కోట్లు కేటాయించారు. వాటిలో 415 రోడ్ల నిర్మాణాల పనులు పూర్తికాగా 99 పనులు చివరి దశలో ఉన్నాయి. గత టీడీపీ ప్రభుత్వం రోడ్డు మీద రోడ్డు వేయటంతో ఒంగోలు నగరంలో వర్షం పడితే నీళ్లు బయటకు పోయే పరిస్థితి లేకుండా పోయింది. ఆ సమస్యను చక్కదిద్దడానికి నగరంలోని ప్రధాన రోడ్లతో పాటు శివారు ప్రాంతాల్లోని దాదాపు 58 రోడ్లకు రూ.3.26 కోట్లతో మరమ్మతులు చేశారు. అయినా పచ్చ పత్రికల్లో రోత రాతలు రాయడాన్ని జనం అసహ్యించుకుంటున్నారు.

డ్రెయినేజీలపై 'కంపు' రాతలేల?

- నగరంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు రూ.47.21 కోట్లతో 304 పనులు చేపట్టారు. ప్రధానంగా ఒంగోలు నగరంలోని రామ్‌నగర్ 7వ లైను నుంచి దక్షిణ బైపాస్‌లోని సంఘమిత్ర ఆస్పత్రి వరకు మురుగు, వర్షం నీరు నల్ల కాలువలో కలపడానికి రూ.1.20 కోట్లు వెచ్చించి డిస్పోజల్ డ్రెయిన్ నిర్మాణం పూర్తి చేశారు.
- ట్రంక్ రోడ్డు, భాగ్యనగర్, హౌసింగ్ బోర్డు, టుబాకో బోర్డు ఆర్ఎం కార్యాలయం ఏరియా, రామ్‌నగర్, వెంగముక్కల పాలెం, గాంధీ రోడ్డు, కోట వీధి, బాపూజీ కాంప్లెక్స్ ఏరియాల నుంచి మురుగు, వర్షపు నీరు నల్ల కాలువ, పోతురాజు కాలువల్లోకి వెళ్లేలా డిస్పోజల్ డ్రెయిన్లు పూర్తి చేశారు.
- ముంగమూరు రోడ్డు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పరిసరాల నుంచి వచ్చే మురుగు, వర్షం నీరు నల్ల కాలువలోకి వెళ్లేలా డ్రెయినేజీ నిర్మించారు. కేశవరాజుకుంట పరిసరాల్లోని మురుగు, వర్షం నీరు కొప్పోలు మెయిన్ డ్రెయిన్‌లోకి వెళ్లేలా, ముస్లిం బరియల్ గ్రౌండ్ నుంచి గుత్తికొండవారిపాలెం వరకు డిస్పోజల్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టారు. పోతురాజు కాలువ రిటెయినింగ్ వాల్, పూడిక తీత పనులు రూ.58 కోట్లతో జరుగుతున్నాయి.



రామ్‌నగర్ నుంచి బైపాస్ వరకు మెయిన్‌రోడ్డు మార్జిన్‌లో నిర్మిస్తున్న డ్రైనేజి కాలువ

మేజర్ రోడ్ల అభివృద్ధి ఇలా..

ఒంగోలు నియోజకవర్గ పరిధిలోని ఒంగోలు రూరల్ మండలం, కొత్తపట్నం మండలాల్లో గత 58 నెలలుగా రోడ్ల అభివృద్ధి చేసుకుంటూ వచ్చారు. గుత్తికొండవారిపాలెం నుంచి కరవది వరకు ఒక వంతెనతో పాటు తారు రోడ్డు నిర్మాణం చేపట్టారు. కరవది నుంచి చేజర్ల మీదుగా ఉలిచి వరకు నూతనంగా తారు రోడ్డు నిర్మాణం, చేజర్ల నుంచి అల్లూరు వరకు, చేజర్ల నుంచి ముదిగొండ వాగు మీద, అల్లూరు రోడ్డులో పోతురాజు కాలువపై రెండు వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్లు మంజూరు చేసింది. కరవది నుంచి గుండాయిపాలెం, కనపర్తి రోడ్డు నుంచి చిత్తాయిగారిపాలెం వరకు, ఒంగోలు నుంచి దశరాజుపల్లి వరకు, గుండాయిపాలెం నుంచి పాతపాడు వరకు, వెంగముక్కలపాలెం నుంచి సర్వేరెడ్డి పాలెం వరకు, పెళ్లూరు నుంచి యర్రజర్ల వరకు తారురోడ్డు కూడా పూర్తి చేశారు.



కొప్పోలు నుంచి గుత్తికొండవారిపాలెం గ్రామం వెళ్లే రహదారిపై నిర్మించిన బ్రిడ్జి

- ఒంగోలు-కొత్తపట్నం రోడ్డులో బకింగ్ హామ్ కెనాల్‌పై పూర్తి కాకుండా ఆగిపోయిన వంతెన నిర్మాణాన్ని కూడా పూర్తి చేశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఈ వంతెన నిర్మాణ పనులు కాంట్రాక్టర్ వద్ద నుంచి పర్సంటేజీలు రాకపోవటంతో అప్పటి ఎమ్మెల్యే దామచర్ల అడ్డుపడి పనులు పూర్తిగా ఆపేసిన సంగతి తెలిసిందే.
- రాజుపాలెం గ్రామం బస్టాండ్ నుంచి పెద్ద పట్టపు పాలెం వరకు రూ.30 లక్షలతో తారు రోడ్డు నిర్మాణం కూడా పూర్తి చేశారు. ఈతముక్కల నుంచి ఆలకూరపాడు వరకు రూ.1.07 కోట్లతో కల్వర్ట్‌లు, రోడ్డు నిర్మాణం కూడా పూర్తయింది.
- కొత్తపట్నం మార్కెట్ యార్డు నుంచి పల్లెపాలెం బీచ్ వరకు రూ.2.75 కోట్లతో తారు రోడ్డు నిర్మాణం, కొత్తపట్నం బస్టాండ్ సెంటర్‌లో సెంట్రల్ లైటింగ్ డివైడర్ పనులు చేపట్టారు. అందుకోసం రూ.46 లక్షల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. పనులు శరవేగంగా జరుగుతున్నాయి.
- ఒంగోలు, కొత్తపట్నం మండలాల్లో దాదాపు రూ.15 కోట్లతో గ్రామాల్లో అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తయింది. రెండు మండలాలు కలిపి రూ.10.50 కోట్లతో సైడ్ కాలువ నిర్మించారు. రెండు మండలాలను కలుపుతూ గుండమాల, మెండుమాల బీచ్ రోడ్డు, గ్రావెల్ రోడ్డు కూడా ఏర్పాటు చేశారు. అందుకోసం రూ.20 కోట్లు ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యాయి. వాటిలో కొన్ని పనులు పూర్తికాగా, కొన్ని పనులు మిగిలి ఉన్నాయి.

శరవేగంగా నగర అభివృద్ధి



ఒంగోలు నగరంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 58 నెలల కాలంలో అభివృద్ధి పనుల వేగంగా చేపట్టాం. కేవలం రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాలకు రూ.115 కోట్లకు పైగా ఖర్చు చేశాం. గతంలో ఎన్నడూ జరగని విధంగా రోడ్ల నిర్మాణం చేపట్టడంతోపాటు రోడ్లకు మరమ్మతులు కూడా నిర్వహించాం. అదేవిధంగా మురుగునీరు, వర్షపు నీరు సజావుగా బయటకు వెళ్లేందుకు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచాం. గత టీడీపీ ప్రభుత్వంలో రోడ్లమీద రోడ్లు వేసి ప్రజాధనాన్ని లూటీ చేశారు.

– బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే

ఒంగోలు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



ఒంగోలు నగర అభివృద్ధిపై ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. నగర ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా రోడ్ల నిర్మాణంతోపాటు డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు వేగంగా చేపట్టేలా పరుగులు తీయించారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ ఏర్పాటు కాకముందు నుంచి కూడా వాసన్న నగర అభివృద్ధిపైనే ప్రత్యేక చొరవ చూపిస్తూ వచ్చారు. అందుకోసం కోట్లాది రూపాయలు వెచ్చించి సిమెంట్ రోడ్లతో పాటు మురుగునీరు, వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు వీలుగా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయించారు.

– గంగాడ సుజాత, ఒంగోలు నగర మేయర్

టీడీపీ మేనిఫెస్టో అంతా బూటకం



ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డి

- మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి
- 10, 11, 12, 18 డివిజన్లలో బాలినేని ఎన్నికల ప్రచారం
- అడుగడుగునా పూలతో, హారతులతో బాలినేనికి ఘనస్వాగతం



ఎన్నికల ప్రచారంలో భారీగా పాల్గొన్న ప్రజలు

ఒంగోలు సిటీ: ప్రతిపక్షాలు ప్రకటించిన మేనిఫెస్టో అంతా బూటకమని, చంద్రబాబు మాటలు ఎవరైనా నమ్మితే నట్టేట మునిగినట్లేనని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. నగరంలోని 10, 11, 12, 18 డివిజన్లలో మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మన ఒంగోలు–మన వాసన్న ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వహించారు. అంతకు ముందు ప్రజలు బాలినేనికి బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా మహిళలు సాదరంగా ఆహ్వానం పలికి పూల మాలలతో, శాలువాలతో సన్మానించి, హారతులతో ఘనస్వాగతం పలికారు. ముందుగా 11 వ డివిజన్‌లోని చర్చిలలో బాలినేని శ్రీనివాసరెడ్డికి పాస్టర్లు జాన్ సుబ్బారెడ్డి, జాన్ అగస్టీన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. 10 వ డివిజన్‌లో అగ్రహారం, కొప్పోలులో బాలినేని రోడ్‌షో నిర్వహించారు. 18 వ డివిజన్‌లో వెంగముక్కలపాలెం, చెరువుకొమ్ముపాలెంలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనం సృష్టించడం ఖాయమన్నారు. ఈ ఐదేళ్లలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పాలనలో ప్రతి ఇంట్లో సంతోషంగా ఉన్నారన్నారు. ప్రతిపక్షాలు కేవలం మాటల గారడీతో బురిడీ కొట్టించడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి అవడం ఖాయమన్నారు. రాష్ట్రంలో సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, లిడ్క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్, డివిజన్ కార్పొరేటర్ గంగవరపు ప్రవీణ్‌కుమార్, ఒంగోలు నగర అధ్యక్షుడు కఠారి శంకరరావు, కోఆప్షన్ మెంబరు శ్యాంసాగర్, వైఎస్సార్‌సీపీ నాయకులు పత్రా ఐజాక్, కృపాకిరీటి, సంజయ్, రంజిత్, కాశె శివాజీ, ప్రకాష్ రాయల్, మాన్ సింగ్, ఆల్‌ఫ్రెడ్, క్రాంతి, శ్రావణ్, శేఖర్, కళ్యాణ్, వెంకటేశ్వర్లు, ప్రభు, దిలీప్, విజయ్, చింతగుంట్ల సువర్ణ, తదితరులు పాల్గొన్నారు. 12 వ డివిజన్‌కు సంబంధించి ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు మహ్మద్ నజీర్, కోఆప్షన్ మెంబర్స్ మహ్మద్ సర్‌తాజ్, మహ్మద్ షౌకత్, వైఎస్సార్‌సీపీ నాయకులు కఠారి లక్ష్మణ్, ఎస్కే.నజీర్, అరిగ మల్లి, మహ్మద్ వాజీద్, మోటే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. 10 వ డివిజన్ అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కొప్పోలు సీతారామయ్య, షేక్ మస్తానయ్య, జమ్ము రత్తయ్య యాదవ్, కమ్మ సురేష్, ఎస్కే.శ్రీనుబాషా, ఆవలమంద వెంకటరావు, అంబటి అర్జున్, గద్దల రాజేంద్ర, కాటూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. 18 వ డివిజన్‌లో మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, మాజీ సర్పంచ్ అడపాల రాము, ఆర్టీఏ సంజీవరెడ్డి పాల్గొన్నారు.



వెంకట్రాజుపాలెం పల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి మేరుగు నాగార్జునతో పార్టీ నాయకులు

ప్రజల మేలు కోరేవాడే నిజమైన నాయకుడు

- సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున

మద్దిపాడు: ప్రజల మేలు కోరుతూ ప్రభుత్వాన్ని నడిపే వాడే నిజమైన నాయకుడు అనిపించుకుంటాడని సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. బుధవారం ఆయన మండలంలోని దొడ్డవరప్పాడు, వెంకట్రాజుపాలెం పల్లె, కొలచనకోట గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా, కుల మత వర్గ విభేదాలు లేకుండా ప్రజలందరికీ ఆమోద యోగ్యంగా పథకాలు అమలు చేస్తూ అందరికీ మేలు చేస్తున్న నాయకుడు సీఎం వైఎస్ జగన్‌ను మళ్లీ గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ప్రజలు కూడా విజ్ఞతతో ఆలోచించాలని, ఎవరు మేలు చేశారో గుర్తు చేసుకోవాలని కోరారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీలకు తప్ప ప్రజలకు చేసిన మేలు ఒక్కటైనా ఉందా అంటూ ప్రశ్నించారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా వెలగబెట్టిన బాబు ఫలానా మంచి పథకం తాను తీసుకొచ్చానని చెప్పగలడా అంటూ ప్రశ్నించారు. ఏమీ చేయకపోయినా హైదరాబాద్‌ను కట్టించింది నేనే, కంప్యూటర్లు తయారు చేయించింది నేనే అంటూ ఆయన చెప్పే ఊకదంపుడు ఉపన్యాసాలు వింటూ ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కరోనా సమయంలో ముసుగులు వేసుకుని పక్క రాష్ట్రాల్లో దాక్కున్న చంబా, ఆయన ఉత్త పుత్రుడు, దత్త పుత్రుడు ఈరోజు జగన్‌ను మట్టి కరిపిస్తామంటూ ప్రగల్భాలు పలకడం చూస్తే ఆకాశం పై ఉమ్మి వేసినట్లు ఉందని అన్నారు. ప్రజలు గత ఎన్నికల్లో కేవలం 23 సీట్లకే టీడీపీని పరిమితం చేశారని, ఇటువంటి మాటలు మాట్లాడితే రాబోయే ఎన్నికల్లో పూర్తిగా చాప చుట్టి బంగాళాఖాతంలో వేయడం ఖాయమని అన్నారు. సంతనూతలపాడు అభ్యర్థిగా తనను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముందుగా ఆయన వెంకట్రాజుపాలెంలో అంబేడ్కర్ విగ్రహానికి, కొలచనకోటలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమం ఆయన వెంట రాష్ట్ర పార్టీ కార్యదర్శి చుండూరి రవిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, ప్రధాన కార్యదర్శి ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, అనపర్తి చిరంజీవి, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ నారా విజయలక్ష్మి గుడ్డపాతల రవి, తేళ్ల పుల్లారావు, పిట్టల ఆంజనేయులు విల్సన్, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు బెజవాడ రాము బొమ్మల రామాంజనేయులు, పైనం శ్రీనివాసరావు, శ్రీకాంత్, కొలచనకోట సర్పంచ్ డొక్కా మరియమ్మ, ఎంపీటీసీ బొమ్మల దేవదాసు పైనం ప్రభాకర్, సిద్ధయ్య, హరిబాబు, సింగయ్య, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పేదలు బాగుంటే చంద్రబాబుకు కడుపుమంట



- అందుకే పేదల పథకాలను అడ్డుకున్నాడు
- రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి, కొండపి అసెంబ్లీ అభ్యర్థి ఆదిమూలపు సురేష్

సింగరాయకొండ: పేదలు సంతోషంగా ఉండటం చంద్రబాబు నాయుడుకు ఇష్టం ఉండదని, పేదల సంక్షేమం అంటే చంద్రబాబుకు కడుపుమంట అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. పేదలకు అందే ఫలాలను టీడీపీ నాయకులు అడ్డుకున్న తీరుపై ఆయన బుధవారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వలంటీర్లను అవహేళన చేసి మాట్లాడటం, ఆ తర్వాత అదే వలంటీర్లపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు అందాల్సిన పింఛన్లను అందకుండా చేసి వాళ్లను ఇబ్బందిపెట్టారన్నారు. గతంలో మాదిరి ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్ అందుకోవాల్సిన వాళ్లు చంద్రబాబు అండ్ కో చేసిన నిర్వాకంతో రెండు నెలలు పడిన ఇబ్బందిని రాష్ట్ర ప్రజలు గమనించారన్నారు. మళ్లీ ఇప్పుడు సంక్షేమ పథకాల నగదు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు చేరకూడదని పేదలపై కక్షకట్టిన చంద్రబాబు మళ్లీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి పథకాల డబ్బులు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ కాకుండా నిలిపేసిన సంగతిని రాష్ట్ర ప్రజలు గమనించాలని కోరారు. పేదల ఉసురు తప్పకుండా చంద్రబాబుకు తగులుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు సంక్షేమ పథకాలు అందకూడదని, సరైన ఇళ్లు ఉండకూడదని, ఇళ్లస్థలాలు ఇవ్వకూడదని అన్ని రకాలుగా టీడీపీ ఇబ్బంది పెట్టిందని గుర్తు చేశారు. అమరావతి ప్రాంతంలో పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వకుండా అడ్డుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పేద ప్రజలు టీడీపీకి బుద్ధి చెబుతారని, వైఎస్సార్‌సీపీని మళ్లీ అధికారంలోకి తీసుకు రావటానికి సిద్ధంగా ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.


క్లుప్తంగా

ఎన్నికల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు

● కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పక్కా ఏర్పాట్లు చేశామని, సమగ్ర పర్యవేక్షణ ఎంతో కీలకమని కలెక్టర్ దినేష్‌కుమార్ అన్నారు. ప్రకాశంభవనం నుంచి నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఏఆర్‌ఓలు, ఎంపీడీఓలతో బుధవారం వీడియో సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లోకి ఓటర్ల రాకపోకలను క్రమబద్ధీకరించేలా బారికేడ్‌లు, లైటింగ్, మైక్ సిస్టం, ఒకే ప్రాంతంలో ఒకటి కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉంటే ఓటర్లకు సహాయపడేలా హెల్ప్‌డెస్క్‌లు, వైద్య శిబిరం, తాగునీరు, పార్కింగ్ సదుపాయం తదితర విషయాల్లో ఎటువంటి లోపం లేకుండా చూడాలన్నారు. పోలింగ్ రోజు అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో ఇటుకలు, కర్రలు, భవన నిర్మాణాలకు వినియోగించే ఎటువంటి సామగ్రి లేకుండా చూడాలన్నారు. పోలింగ్ ప్రక్రియ మొత్తం కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, డీఆర్‌ఓ శ్రీలత ఇతర అధికారులు పాల్గొన్నారు.

గుండ్లమోటుకు వర్షం నీరు



గుండ్లమోటులో పారుతున్న వర్షం నీరు

గిద్దలూరు రూరల్: గిద్దలూరు మండలం నల్లమల అటవీ ప్రాంతంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షం కారణంగా వెంకటాపురంతాండా సమీపంలోని గుండ్లమోటుకు వర్షం నీరు చేరింది. వేసవిలో చుక్క నీరు లేకుండా పోయిన గుండ్లమోటు వాగులో వర్షం నీరు పారడంపై చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. వర్షం కారణంగా వాతావరణం కొంత మేర చల్లబడటంతో ప్రజలు వేసవితాపం బయటపడి ఊపిరిపీల్చుకున్నారు.

కాపులకు చంద్రబాబు తీరని అన్యాయం

● జగనన్నతోనే కాపులకు న్యాయం
● కాపులంతా ఆలోచించి వైఎస్సార్ సీపీకి తమ మద్దతు తెలపండి
● కాపు సోదరులకు బూచేపల్లి కుటుంబం విజ్ఞప్తి



బూచేపల్లికి ఘనస్వాగతం పలుకుతున్న స్థానికులు

దర్శి: ఇచ్చిన మాటకు కట్టుబడి మేనిఫెస్టోలో చెప్పిన దాని కంటే ఎక్కువ సాయం చేసిన వ్యక్తి సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. పట్టణంలో సందువారిపాలెం, ఎదురువారి బజారులలో బుధవారం మన దర్శి మన శివన్న ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత లక్ష్మీ గణపతి స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాపులంతా వైఎస్సార్ సీపీకి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. 2014లో చంద్రబాబు హామీ మేరకు కాపులకు ఏడాదికి వెయ్యి కోట్ల చొప్పున ఐదేళ్లకు రూ.5 వేలు కోట్లు చెల్లిస్తానని హామీ ఇచ్చి..అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లలో కేవలం రూ.1340 కోట్లు మాత్రమే చెల్లించి మోసం చేశాడన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019లో కాపులకు ఏడాదికి రెండు వేల కోట్లు చొప్పున ఐదేళ్లకు రూ.10వేల కోట్లు కేటాయిస్తానని హామీ ఇచ్చి..ఐదేళ్లలో రూ.34 వేల కోట్ల సాయం అందించారన్నారు. 2019 నుంచి 2023 వరకు కాపునేస్తం ద్వారా రూ. 2029.92 కోట్లు కాపు నేస్తం ద్వారా అందజేశారని చెప్పారు. డీబీటీ ద్వారానే కాపులకు నేరుగా తమ ఖాతాలకు రూ. 26,232.93 కోట్లు నగదు ఖాతాల్లో జమయ్యాయన్నారు. నాన్‌డీబీటీ కింద మరో రూ.7,772.19 కోట్లు కాపులకు అందించారన్నారు. జగన్ హయాంలోనే కాపులకు న్యాయం జరిగిందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుపై ఓట్లేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ అమ్మఒడి, చేయూత, ఆసరా వంటి పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. పేద పిల్లల కోసం ఇంగ్లిష్ మీడియం స్కూల్ ప్రవేశపెట్టిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. బూచేపల్లి కుటుంబం అందరికీ సాయం చేసే మంచి గుణమని చెప్పారు. 20 ఏళ్లుగా నియోజకవర్గంలో సేవలందిస్తున్నామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ సుధాఅచ్చయ్య, పట్టణ అధ్యక్షుడు కట్టికోట హరీష్, జేసీఎస్ కన్వీనర్ ఎదురుకోటిరెడ్డి, నెడ్‌కాప్ డైరెక్టర్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సోముదుర్గారెడ్డి, రైతువిభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారెడ్డి సుబ్బారెడ్డి , మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, వైఎస్సార్ సీపీ నాయకులు ఎదురు శ్రీనివాసరెడ్డి, ఎదురు నారాయణ రెడ్డి, నారాయణ, వెన్నపూస మణి, సంజీవరెడ్డి, కర్నా రమణారెడ్డి, కోటి, సుసీలాప్రతాప్, గర్నెపూడి సామ్యేల్, కర్నా వెంకటరెడ్డి, గంజి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పేదల ఉసురు తీసిన చంద్రబాబు

● వలంటీర్ వ్యవస్థపై దుర్మార్గంగా కుట్ర
● చంద్రబాబు ఫిర్యాదులు, ఈసీ నిర్ణయాలు వెరసి 70 మంది బలి
● ఆన్‌గోయింగ్ పథకాలపై ఈసీ ఆంక్షలు సరికాదు
● ఒక్కో రాష్ట్రంలో ఒక్కోరకంగా ఈసీ నిబంధనలు విధించడం వివక్ష ప్రదర్శించడమే
● హైకోర్టు నిర్ణయం సానుకూలంగా ఉంటుందని భావిస్తున్నాం
● లిడ్ క్యాప్ ఛైర్మన్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కాకుమాను రాజశేఖర్



ఒంగోలు: వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలంగా మంచంలో ఉండిపోయిన వారికి ఇంటివద్దకే అందాల్సిన పెన్షన్ వలంటీర్ల ద్వారా అందకుండా చేసి చంద్రబాబు 70 మంది పేదల ఉసురు తీశారని లిడ్ క్యాప్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కాకుమాను రాజశేఖర్ అన్నారు. బుధవారం స్థానిక వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. వలంటీర్ల వ్యవస్థపై ఆది నుంచి చంద్రబాబుకు కడుపుమంటే అన్నారు. అందులో భాగంగానే వారి గురించి తీవ్రమైన వ్యాఖ్యలు చేసి వారి మనోభావాలను దెబ్బతీశారన్నారు. ఎన్నికల సమయంలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా పెన్షన్లు అందిస్తే వైఎస్సార్ సీపీ పట్ల పెన్షనర్లు కృతజ్ఞత కనబరుస్తారనే ఉద్దేశంతో వలంటీర్లతో పెన్షన్ పంపిణీ చేయవద్దంటూ ఈసీకి చంద్రబాబు ఫిర్యాదు చేయించడం, ఈసీ వెంటనే నిర్ణయం వెలువరించడంతో పెన్షన్ కోసం ఎండలో బ్యాంకులకు వెళ్లి పడిగాపులు కాసి దాదాపు 70 మంది మృత్యువాత పడ్డారన్నారు. చంద్రబాబు ఫిర్యాదు, ఈసీ నిర్ణయం వెరసి రాష్ట్రంలో ఇంతమంది ప్రాణాలను బలిగొందన్నారు. ఆన్‌గోయింగ్ పథకాలపై కూడా ఎన్నికల కమిషన్ అభ్యంతరాలు వ్యక్తం చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతుంటే కేవలం ఏపీలో మాత్రమే ఎన్నికల కమిషన్ ఆంక్షలు ప్రత్యేకంగా ఉండటంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుందన్నారు. తెలంగాణలో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వవచ్చు, రైతు బంధు ఇవ్వవచ్చు, కానీ.. ఏపీలో మాత్రం ఇన్‌పుట్ సబ్సిడీ, రాయితీతో కూడిన విత్తనాల పంపిణీని సైతం నిలిపివేయాలనే నిబంధనలు దేనికి సంకేతమో గమనించాలన్నారు. కానీ, 2019 ఎన్నికల సమయంలో కేవలం ఎన్నికలకు నాలుగు రోజుల ముందు కూడా అప్పటి టీడీపీ ప్రభుత్వం పసుపు-కుంకుమ (న్యూ స్కీమ్) పేరుతో రూ.3,900 కోట్లను డ్వాక్రా మహిళలకు పంపిణీ చేసిందని గుర్తుచేశారు. అప్పుడు లేని అభ్యంతరం నేడు ఆన్‌గోయింగ్ స్కీములకు ఎందుకని కాకుమాను రాజశేఖర్ ప్రశ్నించారు. పథకాల నగదు విడుదలకు అభ్యంతరం చెప్పడం పట్ల ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఇటువంటి వివక్ష పూరిత నిర్ణయాలు సరికాదని, ఇప్పటికే ఈ వ్యవహారం హైకోర్టు దృష్టికి చేరినందున హైకోర్టులో సానుకూల నిర్ణయం వెలువడుతుందని ఆశిస్తున్నామని అన్నారు. ఏపీ ప్రజలు ఆలోచనాపరులు, శక్తివంతులు అని, పేదల సంక్షేమంపై కన్నెర్ర చేసిన పార్టీలకు ఉనికి కూడా లేకుండా చేస్తారని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.610 కోట్లు, 7 లక్షల మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.847 కోట్లు, ఇంకా పేదల సంక్షేమానికి సంబంధించిన పలు పథకాలకు నిధులు నిలిపివేయించిన టీడీపీ కూటమి పార్టీలకు గుణపాఠం చెప్పేందుకు ప్రజానీకం సమాయత్తం కావాలన్నారు. ప్రస్తుతం పేదలు, పెత్తందారుల మధ్య జరుగుతున్న ఈ యుద్ధంలో పేదలే విజేతలుగా నిలవాలంటే.. ప్రతి పేదవాడు 13వ తేదీ ఉదయాన్నే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ముందుకు రావాలని రాజశేఖర్ పిలుపునిచ్చారు.

చంద్రబాబు పాపం..

మరొకరికి శాపం

● పెన్షన్ కోసం ఎండలో బ్యాంకుకు వెళ్లి వ్యక్తి మృతి
● వలంటీర్లు ఇంటికెళ్లి పెన్షన్ అందించడాన్ని అడ్డుకున్న చంద్రబాబు



రామయ్య మృతదేహాన్ని అంబులెన్స్ నుంచి దించుతున్న బంధువులు

మద్దిపాడు: ఒకటో తేదీ ఉదయాన్నే వలంటీర్లు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ అందించే విధానాన్ని టీడీపీ అధినేత చంద్రబాబు అడ్డుకోవడం పలువురి పాలిట శాపంగా మారుతోంది. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి వలంటీర్ల విధులను అడ్డుకుని చంద్రబాబు చేసిన పాపానికి మరో ప్రాణం పోయింది. మద్దిపాడు మండలంలోని బసవన్నపాలెం గ్రామంలో చోటుచేసుకున్న ఈ సంఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన గుంతోటి రామయ్య ఈ నెల 6వ తేదీ పెన్షన్ తీసుకోవడానికి మద్దిపాడు బ్యాంకుకు కుమారుని సాయంతో మోటార్ బైక్‌పై ఎండలో వెళ్లాడు. అక్కడ క్యూలో నిలబడి పెన్షన్ తీసుకుని మధ్యాహ్నం మండుటెండలో కాలినడకన ఇంటికి చేరాడు. బసవన్నపాలెం హైస్కూల్ వద్దకు వెళ్లే సమయానికి స్పృహ తప్పి పడిపోయాడు. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు ఒంగోలు ఆస్పత్రికి తీసుకెళ్లగా, అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. దీనిపై స్థానిక నాయకులు స్పందిస్తూ ఈ పాపం ఎవరిది చంద్రబాబూ అంటూ ప్రశ్నిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న మంత్రి మేరుగు నాగార్జున బుధవారం ఉదయం బసవన్నపాలెం చేరుకుని రామయ్య మృతికి సంతాపం తెలిపారు. వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి భవాని ప్రసాద్‌ను మృతుని ఇంటికి పంపి మట్టి ఖర్చుల నిమిత్తం కొంత డబ్బును తన తరఫున మంత్రి అందించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు గుంతోటి రవీంద్రనాథ్, తదితరులు వెళ్లి సంతాపం తెలిపారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

● గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి నాగార్జునరెడ్డి

గిద్దలూరు రూరల్: జగనన్న పాలనలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందాయని వైఎస్సార్ సీపీ గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని త్రిపురాపురం, నరవ, ఎస్.బయనపల్లె, కొమ్మునూరు గ్రామ పంచాయతీల్లోని బ్రాహ్మణపల్లె, నల్లగట్ల గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. అన్ని వర్గాల ప్రజలకు జగనన్న ప్రభుత్వం అండగా ఉందన్నారు. గడప గడపకు ప్రభుత్వ పథకాలను చేరవేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ మాత్రమేనన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను గురించి ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థతో ప్రభుత్వ సేవలన్నీ గ్రామాల్లో ఇంటి ముంగిటకే వచ్చి చేరాయన్నారు. చంద్రబాబు మోసపు హామీలను నమ్మి ఎవ్వరూ మోసపోవద్దన్నారు. జగనన్న చెప్పింది తప్పక చేస్తాడన్నారు. మోసపు హామీలతో ప్రజలను మభ్యపెట్టడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. పేదల పక్షంగా నిలబడి పరిపాలన కొనసాగిస్తున్న ఏకైక నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని గుర్తుచేశారు. అందరం కలిసి కట్టుగా జగనన్నకు అండగా నిలబడాల్సిన సమం ఇదే అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, నరవ సర్పంచ్ బండి శ్రీనివాసులు, తంబళ్లపల్లె సర్పంచ్ రామాంజనేయులు, వైఎస్సార్ సీపీ నాయకులు ఓబులరావుయాదవ్, నాగేశ్వరరావు, వెంకటస్వామి, చేరెడ్డి రంగస్వామిరెడ్డి పాల్గొన్నారు.

జనం మెచ్చిన నాయకుడు జగనన్న



మర్రివేములలో ప్రజలకు అభివాదం చేస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్

పుల్లలచెరువు: జనం మెచ్చిన నేత జగనన్నను మళ్లీ ఆశీర్వదించి, గెలిపిస్తే సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే మళ్లీ వస్తాయని యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం రాత్రి పుల్లలచెరువు, మర్రివేముల గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనం సృష్టించడం ఖాయమన్నారు. అబద్ధపు హామీలిస్తూ మిమ్మల్ని మోసగించేందుకు వస్తున్న కూటమీ పార్టీలను నమ్మొద్దని కోరారు. ఇటీవల జగనన్న ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ను ప్రజలకు వివరిస్తూ రైతు భరోసా, అమ్మ ఒడి, పింఛన్‌కానుకతో పాటు అనేక సంక్షేమ పథకాలను పెంపు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అప్పట్లో చంద్రబాబు 600 కు పైగా హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చారని, తర్వాత వాటిలో ఏ ఒక్క కూడా అమలు చేయదేన్నారు. మళ్లీ ఆదే తరహాలో సూపర్‌సిక్స్ అంటూ మోసం చేసేందుకు చూస్తున్నారని తెలిపారు. రాత్రి మండలంలోని పలు గ్రామాలతో పాటు మర్రివేములలో ఉరుముల, మెరుపులులతో కూడిన భారీ వర్షం పడుతున్నా చంద్రశేఖర్ ప్రతి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు వివరించి ఫ్యాన్ గుర్తు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ వెంకటయ్య, జెడ్పీటీసీ వాగ్యానాయక్, ఎంపీటీసీ రాములు, నాయకులు పీఏసీఎస్ డైరెక్టర్ రఘు, వై. రోసిరెడ్డి, మాజీ యూత్ అధ్యక్షుడు గడ్డం సుబ్బయ్య, వై. శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు కుందురు ఉమామహేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ రావూరి సుబ్బారావు, బచ్చయ్య యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రసాద్, కాశయ్య, హనుమంతరావు, వెంకటేశ్వర్లు, ఆనందరావు, గురువయ్య, దినేష్,ఆంజనేయులు వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నా రాంబాబు మీ సేవకుడు



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే అన్నా

● 15 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక

మార్కాపురం: నేను మీ సేకుడిని.. మీకు సేవ చేసేందుకే జగనన్న ఆశీస్సులతో మార్కాపురం నియోజకవర్గ నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు కోరారు. బుధవారం చింతగుంట్ల పంచాయతీలోని అయ్యగారిపల్లిలో టీడీపీకి చెందిన 15 కుటుంబాలు అన్నా రాంబాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలోకి చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్క కుటుంబం అభివృద్ధి చెందిందని, అభివృద్ధి ఇంకా కొనసాగాలంటే మరోసారి జగనన్నను సీఎం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇటీవల ప్రకటించిన వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. చింతగుంట్ల పంచాయతీలోని అయ్యగారి పల్లికి చెందిన ఏరువ కృష్ణరెడ్డి, చల్ల వెంకటేశ్వర్లు, కందుల వెంకటరెడ్డి, కందుల శివారెడ్డి, దండ గోవర్ధన్‌రెడ్డి, బోగెం వెంకట సుబ్బయ్య, బొగెం గురవయ్య, వెన్న కాశిరెడ్డి, చల్ల కొండయ్య, గుండారెడ్డి నారాయణరెడ్డి, చేరుకుల చిన్న వెంకటరెడ్డి, దండా రామిరెడ్డి, చింతలపూడి బసిరెడ్డిలు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే అన్నా రాంబాబు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునేంత వరకూ నిరంతరం శ్రమిస్తామని హామీ ఇచ్చారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో తాము వైఎస్సార్ సీపీని భారీ మెజారిటీతో గెలిపిస్తామని చెప్పారు. మాజీ ఎంపీపీలు పోలయ్య, చెంచిరెడ్డి, మందటి శివారెడ్డి ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



మార్కాపురం జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రామకృష్ణ, సిద్ధయ్య మృతదేహాలు

పెద్దారవీడు: మోటార్ సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటన మండల పరిధిలో గొబ్బూరు దగ్గర బుధవారం తెల్లవారుజామున జరిగింది. వివరాల్లోకి వెళితే..మార్కాపురం పట్టణంలో శ్రీనివాస్ థియేటర్ ఎదురు బజారుకు చెందిన గొడుగిరి రామకృష్ణ, కోనేటి బజారుకు చెందిన దుదేకుల సిద్ధయ్యలు రెండు రోజుల క్రితం మార్కాపురం నుంచి మోటార్ సైకిల్‌పై గుంటూరులో ఉంటున్న సిద్ధయ్య అక్క దగ్గరకు వెళ్లారు. గుంటూరులో పనులు ముగించుకొని మళ్లీ మోటార్ సైకిల్‌పై మంగళవారం రాత్రి మార్కాపురం పట్టణానికి బయలుదేరారు. మార్గమధ్యలో జాతీయ రహదారి గొబ్బూరు గ్రామం దగ్గరకు రాగానే గుర్తు తెలియని వాహనం మోటార్ సైకిల్‌ని ఢీకొట్టడంతో గొడుగురి రామకృష్ణ (33), దుదేకుల సిద్ధయ్య (32)లకు తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరు మంచి స్నేహితులు. పట్టణంలో సిద్ధయ్య ఐరన్ షాపులో గుమస్తా, రామకృష్ణ హెయిర్ కటింగ్ షాపులో పనిచేస్తూ జీవనం సాగించేవారు. రామకృష్ణ భార్య దివ్య, ఇద్దరు చిన్నారులు, దుదేకుల సిద్ధయ్య భార్య ఈశ్వరమ్మ ఉన్నారు. మృతుల బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. మృతదేహాలను మార్కాపురం జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మార్కాపురంలో కుండపోత వర్షం



మాల్యవంతునిపాడులో మృతి చెందిన గొర్రెలు



కొట్టాలపల్లిలో పిడుగుపడి చనిపోయిన గొర్రెలు

మార్కాపురం రూరల్: మార్కాపురంలో కుండపోత వర్షం కురిసింది. మంగళవారం రాత్రి గంటన్నర వ్యవధిలో 10 సెం.మీ వర్షపాతం నమోదైంది. మార్కాపురం పట్టణంతో పాటు సమీప గ్రామాల్లో కురిసిన వర్షానికి వీధులన్నీ జలమయమయ్యాయి. విద్యుత్ స్తంభాలు, భారీ వృక్షాలు నేల కొరిగాయి. మంగళవారం రాత్రి 8 గంటల నుంచి బుధవారం ఉదయం 10 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పలు గ్రామాల్లో తీగలు తెగిపడ్డాయి. వేములకోట గ్రామంలో హైఓల్టేజీ.. లోఓల్టేజీ రావడంతో పలు గృహాల్లో గృహోపకరణాలు కాలిపోయాయి.

పిడుగుపాటుకు 100 గొర్రెలు మృతి

మండలంలోని మాల్యవంతునిపాడు గ్రామంలో పిడుగు పడి పడి సుమారు 100 గొర్రెలు చనిపోవడంతో రూ.8 లక్షల మేర నష్టం సంభవించింది. దీంతో పశుపోషకులు లబోదిబోమంటున్నారు.

ఏడు గొర్రెలు మృత్యువాత

వెలిగండ్ల: మండలంలోని కొట్టాలపల్లిలో పిడుగు పడటంతో గ్రామంలోని గయపు రామాంజనేయులు చెందిన 7 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. గొర్రెలను మేపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని, సుమారు రూ.లక్ష నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు రామాంజనేయులు కోరారు.



పేదలకు మంచి చేస్తున్న ప్రభుత్వంపై మదమెక్కిన గజాల్లా విమర్శల ఘీంకారం చేస్తున్నారు టీడీపీ నాయకులు. చంద్రబాబు ఏలుబడిలో ఒంగోలులో నిరుపేదలకు గజం స్థలం ఇవ్వలేదు కానీ.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలు దొంగవి అంటూ టీడీపీ కంత్రీగాళ్లు తప్పుడు ప్రచారానికి పూనుకున్నారు. ఎన్నికల్లో ఓటమి ఖాయమని తెలియడంతో మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అండ్ కో దిక్కుతోచని స్థితిలో ఇళ్ల పట్టాలపై అసత్యాలు వల్లె వేస్తూ పేదలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇదే విషయమై వైఎస్సార్ సీపీ నేతలు చేసిన ఫిర్యాదుపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ స్పందించారు. రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చిన ఇళ్ల పట్టాలపై అసత్య ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఒంగోలు శివారులో అగ్రహారం వద్ద పేదలకు ఇంటి స్థలం ఇచ్చిన జగనన్న కాలనీ లేఔట్

ఓటమి భయంతో..
వీధి నాటకం

ఒంగోలులో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలపై విషం చిమ్ముతున్న టీడీపీ కంత్రీగాళ్లు

- రిజిస్ట్రేషన్ చేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా ఇచ్చిన పట్టాలను దొంగవి అంటూ దామచర్ల అండ్ కో అసత్య ప్రచారం
- రూ.210 కోట్లతో 536.11 ఎకరాల భూమి కొనుగోలు, రూ.21.33 కోట్లతో లేఔట్ అభివృద్ధి
- దామచర్ల కేసులు వేసినా పేదలకు పట్టాలిస్తామన్న మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి
- పట్టాలతో పాటు నూతన వస్త్రాలు అందించి పేదలను గౌరవించిన బాలినేని కుటుంబం
- తప్పుడు ప్రచారంపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దినేష్‌కుమార్‌కు వైఎస్సార్ సీపీ ఫిర్యాదు
- రిజిస్టర్డ్ పట్టాలపై అసత్య ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరిక

ఒంగోలు అర్బన్:

పేదల సొంతింటి కలను నిజం చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు బాలినేని శ్రీనివాసరెడ్డి. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాక ముందే ఒంగోలు నగర పరిధిలోని 20 వేల మందికిపైగా పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి, వార్డు సచివాలయాల్లో పక్కాగా రిజిస్ట్రేషన్ చేసి మరీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా పట్టాలు పంపిణీ చేశారు. లబ్ధిదారులకు పట్టాలతోపాటు నూతన వస్త్రాలు అందించి బాలినేని కుటుంబం గౌరవించింది. అయితే పేదల్లో బాలినేనికి పెరిగిన ఆదరణను ఓర్వలేని దామచర్ల జనార్దన్ తన తొత్తులతో వీధి నాటకానికి తెరలేపారు. పేదలకు ఇచ్చింది దొంగ పట్టాలు అంటూ అసత్య ప్రచారం చేయిస్తూ ఎన్నికల్లో లబ్ధి పొందడానికి కుయుక్తులు పన్నుతున్నారు.

రూ.210 కోట్లతో భూమి కొనుగోలు

వేల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు నగర పరిధిలో అనువైన ప్రభుత్వ భూములు లేకపోవడంతో రైతుల నుంచి భూమి కొనుగోలు చేయాలని బాలినేని సంకల్పించారు. ఆ మేరకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఒప్పించారు. నగరపాలక పరిధిలోని ఎన్.అగ్రహారం, మల్లేశ్వరపురం, వెంగముక్కపాలెం, యరజర్ల గ్రామాల్లో 342 మంది రైతుల స్వచ్ఛంద సమ్మతితో 536.11 ఎకరాల భూమి కొనుగోలు చేశారు. అందుకుగాను రూ.210 కోట్లు ఖర్చు చేశారు. లే అవుట్ల అభివృద్ధికి మరో రూ.21.33 కోట్లు వెచ్చించారు. ఎన్ అగ్రహారం, మల్లేశ్వరపురం టౌన్‌షిప్‌లో 31 బ్లాకులతో ఒక టౌన్ షిప్, వెంగముక్కపాలెం, యరజర్ల గ్రామాల్లో 32 బ్లాకులతో మరో టౌన్‌షిప్ ఏర్పాటు చేశారు. వాటిలో 80 అడుగుల ప్రధాన రహదారులు, 30, 40, 60 అడుగుల అంతర్గత రోడ్లు ఉండేలా చర్యలు చేపట్టారు. అంతేకాకుండా టౌన్‌షిప్‌లో ప్రతి బ్లాకు వద్ద వాహనాల పార్కింగ్, డ్రైనేజీ, తాగునీరు, పాఠశాలలు, ఆస్పత్రులు, ప్రభుత్వ భవనాలు, శ్మశానవాటికలు, పార్కుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.



లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(ఫైల్)

పక్కాగా లబ్ధిదారుల ఎంపిక

ఒంగోలు నగరంలో ఇళ్ల పట్టాల కోసం 23,640 దరఖాస్తులు రాగా 6 స్టెప్ వ్యాలిడేషన్, సోషల్ ఆడిట్, అభ్యంతరాల పరిశీలన అనంతరం 20,209 మందిని అర్హులుగా గుర్తించారు. లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో ప్లాట్లు కేటాయించారు. వారిలో ఎస్సీలు 5105, ఎస్టీలు 615, బీసీలు 8.991 మందితో పాటు ఇతర సామాజికవర్గాలకు చెందిన 5,498 మంది ఉన్నారు.

పేదల ఇంటి పటాలు పక్కాగా రిజిస్ట్రేషన్ చేసినవే..

నవరత్నాలు–పేదలందరికి ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగర పరిధిలో పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలు పక్కాగా రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చాం. వాటికి సంబంధించి ఈసీలు కూడా ఎవరైనా చూసుకోవచ్చు. ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందంటే దానికి ఒక అథెంటికేషన్ ఉంటుంది. వాటిపై ఎవరైనా అసత్య ప్రచారాలు చేసినా, దొంగ పట్టాలు అని చెప్పినా కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు పోలీసు కేసులు పెట్టేందుకు కూడా వెనుకాడం. అసత్య ప్రచారంపై ఇప్పటికే ఫిర్యాదులు అందాయి. వాటిపై విచారించి చర్యలు తీసుకుంటాం. పట్టాల పంపిణీకి సంబంధించి ఆయా సచివాలయాల పరిధిలో అన్ని వివరాలు పక్కాగా ఉన్నాయి.

– ఏఎస్ దినేష్‌కుమార్, కలెక్టర్

దామచర్ల.. ఆది నుంచీ అడ్డుపుల్ల..



పేదలకు ఇంటి స్థలాలు దక్కుండా చేయాలనే ఆలోచనతో తొలి నుంచీ దామచర్ల అడ్డుతగులుతూనే ఉన్నాడు. ఆయన ఎమ్మెల్యేగా ఉండగా ఒక్కరికి కూడా ఇంటి స్థలం ఇచ్చిన దాఖలాల్లేవు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా 2020లో యరజర్ల వద్ద 866.65 ఎకరాల ప్రభుత్వ భూమిలో 24,000 ప్లాట్ల పంపిణీకి సిద్ధం కాగా దామచర్ల తన అనుచరులతో హైకోర్టులో పిల్ వేయడంతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో పేదలకు భరోసా పత్రాలు అందించిన బాలినేని.. స్థలం కొనుగోలు చేసైనా ఇళ్ల పట్టాలిస్తానని, లేదంటే ఎన్నికల్లో పోటీ చేయబోనని ప్రతిజ్ఞ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం పట్టాలిచ్చేందుకు భూమి కొనుగోలు చేస్తున్న సమయంలోనూ దామచర్ల తన అనుచరులతో మరోమారు హైకోర్టులో పిల్ వేయించారు. అయితే ఆ పిల్‌ను హైకోర్టు ఆక్షేపించడంతో పేదలకు పట్టాలు పంపిణీ చేసేందుకు మార్గం సుగమమైంది. అయినా కడుపుమంట తగ్గని దామచర్ల పట్టాలు ఇచ్చిన తర్వాత వాటిని దొంగవి అంటూ ప్రచారం చేయిస్తూ తన వక్ర బుద్ధిని బయటపెట్టాడు. సామాన్యులతోపాటు టీడీపీ సానుభూతిపరులు సైతం దామచర్ల తప్పుడు ప్రచారాన్ని చీదరించుకుంటున్నారు.

పబ్లిక్ వాయిస్

అన్న ఉన్నాడన్న ధైర్యమే ముందుకు నడిపిస్తోంది



జగనన్న రుణం ఎప్పటికీ తీర్చుకోలేం. ఓటు వేసినంత మాత్రాన ఆయన రుణం తీరిపోదు. నా భర్త సుబ్బారెడ్డి దివ్యాంగుడు. వివాహమై 12 ఏళ్లయింది. పెద్దల నుంచి సంక్రమించిన ఒక ఎకరం పొలం మాత్రమే ఉంది. కుటుంబ పోషణ కష్టంగా ఉన్న సమయంలో జగనన్న దయ వల్ల నా భర్త వలంటీర్‌గా ఉద్యోగంలో చేరాడు. అమ్మ ఒడి, రైతు భరోసా కింద లబ్ధిపొందుతున్నాం. మా పెద్దబ్బాయి ఎనిమిదేళ్ల వయసులో మానసిక వికలాంగుడై మంచానికే పరిమితమయ్యాడు. టీడీపీ ప్రభుత్వంలో పింఛను కోసం ఎన్ని సార్లు అర్జీలిచ్చినా పట్టించుకోలేదు. జగనన్న వచ్చాక నెలకు రూ.5 వేలు పింఛను ఇస్తున్నారు. కరోనా కష్ట కాలంలో జగనన్న పథకాలే ఆదుకున్నాయి. జగనన్న ఉన్నాడన్న ధైర్యమే నన్ను ముందుకు నడిపిస్తోంది. అందుకే ఒంటరిగా ఇంటింటికీ వెళ్లి జగనన్నకు ఓటేయాలని ప్రచారం చేస్తున్నా. నా కట్టె కాలేలోగా జగనన్నను ఒక్కసారైనా కలిసి కృతజ్ఞతలు చెప్పాలని ఉంది.

– కాకునూరి సరస్వతి, పాములపల్లి(గిద్దలూరు)

ఇల్లు కట్టుకుంటానని అనుకోలేదు



ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి, పోయాయి. ఇల్లు కట్టుకోవాలన్న నా ఆశ తీరే దారి కనపడలేదు. ఇన్నాళ్లూ బాడుగ ఇంట్లో తలదాచుకున్నా. జగనన్న వచ్చాక నాలాంటి పేదోళ్లు 350 మందికి ఒకే చోట 10 ఎకరాల స్థలం కొని ఇంటి పట్టాలు ఇచ్చారు. ఇళ్లు కూడా కట్టించారు. మహిళల పేరుతో సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ కూడా చేయించారు. అవసరమైన వాళ్లు ఆ పట్టాలను బ్యాంక్‌లో తనఖా పెట్టి లోన్లు కూడా తెచ్చుకుంటున్నారు. నాతోపాటు మా కాలనీ వాళ్లంతా జగనన్నకు రుణపడి ఉన్నాం.

– కోదూరి శ్రావణి, కొత్తపట్నం

జగనన్న సీఎంగా ఉండటం అదృష్టం



వైఎస్సార్ ఆసరా కింద ఏటా రూ.10 వేల చొప్పున 4 విడతలుగా సాయం అందించారు. ఆ డబ్బుతో చీరలు, ఫాల్స్, లైనింగ్ మెటీరియల్ తెచ్చుకుని ఉపాధి పొందుతున్నా. మా అమ్మాయి 9వ తరగతి పూర్తి చేసింది. నాలుగేళ్లుగా అమ్మ ఒడి పథకం నగదు నా బ్యాంకు ఖాతాలో వేస్తున్నారు. జగనన్న ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మహిళలు, పేదల అదృష్టం.

– కళ్లగుంట రమాదేవి, టైలర్, జరుగుమల్లి

ఆసరా దొరికింది



జగనన్న తోడు పథకం కింద తీసుకున్న రూ.30 వేల రుణం, డ్వాక్రా రుణమాఫీలో వైఎస్సార్ ఆసరా కింద దక్కిన రూ.20 వేలు.. మొత్తం రూ.50 వేలతో గొట్లగట్టులో కిరాణా షాపు పెట్టుకున్నా. ప్రస్తుతానికి షాపు ద్వారా కొంత ఆర్థికంగా నిలదొక్కుకున్నా. అమ్మ ఒడి, విద్యా దీవెన పథకం నగదుతో ఇద్దరు పిల్లలను చదివించుకుంటున్నా. ఈ ఏడాది ఈబీసీ నేస్తం కింద రూ.15 వేలు వచ్చాయి. వాటిని కుటుంబ అవసరాలకు వినియోగించుకుంటున్నా. మహిళలు, పేదలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి జగనన్న చల్లగా ఉండాలి.

– చీతిరాల అనంతలక్ష్మి, గొట్లగట్టు

నాడు శిథిలం.. నేడు అద్దం



నాడు టీడీపీ జమానాలో అధ్వానంగా రోడ్డు



నేడు రూ.1.70 కోట్లతో నిర్మించిన తారు రోడ్డు

బేస్తవారిపేట: మండలంలో నాలుగు గ్రామాలను అనుసంధానించే కలగొట్ల–మల్లాపురం రోడ్డు టీడీపీ పాలనలో పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. సాధారణ సమయంలో గోతులతో, వర్షాకాలంలో చెరువును తలపించే ఈ మార్గంలో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు నరకయాతన అనుభవించారు. తరచూ ప్రమాదాలు సంభవిస్తూ ప్రాణాలు పోతున్నా నాటి పాలకులు పట్టించుకోలేదు. వైఎస్సార్‌సీపీ పాలనలో ఏఎంసీ నిధులు రూ.1.70 కోట్లతో 7.65 కిలోమీటర్ల మేర నూతన తారు రోడ్డు నిర్మించారు. దీంతో ప్రజలకు గోతుల అవస్థల నుంచి విముక్తి కలిగింది. ప్రస్తుతం కలగొట్ల, కొత్త మల్లాపురం, గంగిరెడ్డుల కాలనీ, పాత మల్లాపురం గ్రామాల ప్రజలు హాయిగా రాకపోకలు సాగిస్తున్నారు.

ప్రగతి బాటలో
గెలాక్సీ కోట

చీమకుర్తి: రాష్ట్ర ఖజానాకు ఆదాయం సమకూరుస్తూ.. వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తూ.. లక్షలాది మంది ప్రజల దాహార్తి తీరుస్తూ ప్రత్యేకత చాటుకుంటోంది సంతనూతలపాడు నియోజకవర్గం. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బ్లాక్ గ్రానైట్ క్వారీలు, గ్రోత్ సెంటర్, రామతీర్థం, గుండ్లకమ్మ జలాశయాలు ఈ నియోజకవర్గంలోనే ఉన్నాయి. 'గెలాక్సీ కోట'గా ప్రసిద్ధిగాంచిన సంతనూతలపాడు నియోజకవర్గం ప్రగతి బాటలో పయనిస్తోంది. నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2 వేల కోట్లకు పైగా వెచ్చించడంతో కనీస మౌలిక వసతులు ఏర్పాటయ్యాయి.

- సంతనూతలపాడు నియోజకవర్గంలో అభివృద్ధి మెరుపులు
- 84 సచివాలయాలు, 70 ఆర్బీకేలు, 61 హెల్త్ క్లినిక్‌లలో ప్రజలకు సేవలు
- నాడు–నేడుతో రూపు మారి సుందరంగా దర్శనమిస్తున్న పాఠశాలలు
- గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట



నాగులుప్పలపాడు : బి.నిడమానూరులో రైతు భరోసా కేంద్రం



చీమకుర్తి: పిడతల గుడిపాడులో నిర్మించిన గ్రామ సచివాలయం

విద్యుత్ సమస్యకు చెల్లుచీటీ

రైతులు, ప్రజలు, పరిశ్రమల అవసరాల నిమిత్తం చీమకుర్తి మండలంలో రూ.4 కోట్లతో రెండు విద్యుత్ సబ్‌స్టేషన్‌ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. మర్రిచెట్లపాలెం, రామతీర్థంలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఆ రెండు సబ్‌స్టేషన్లకు రూ.2 కోట్ల చొప్పున ఖర్చు చేశారు. రైతులకు 9 గంటలపాటు పగటి పూట విద్యుత్, పరిశ్రమలకు కోతల్లేకుండా విద్యుత్ సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకున్నారు.



చీమకుర్తి మండలం రామతీర్థంలో రూ.2 కోట్లతో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్

అన్నదాతలకు దన్నుగా..

నియోజకవర్గంలో 70 రైతు భరోసా కేంద్రాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.15.26 కోట్లు మంజూరు చేసింది. ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉండటంపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల బారి నుంచి నుంచి రైతులను రక్షించేందుకు రూ.50 లక్షలతో సంతనూతలపాడు వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ఎంతగానో ఉపయోగపడుతోంది.



సంతనూతలపాడులోని డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్

పల్లె ముంగిట్లో వైద్య సేవలు



చీమకుర్తి : పి.నాయుడుపాలెంలోని వైఎస్సార్ హెల్త్ క్లినిక్

నియోజకవర్గంలో మొత్తం 61 డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, ఒక అర్బన్ హెల్త్ క్లినిక్, సీహెచ్‌సీ, పీహెచ్‌సీలు ఉన్నాయి. వీటిలో 20 మంది డాక్టర్లు, 32 మంది స్టాఫ్ నర్సులు, 70 మంది ఏఎన్‌ఎంలు, 160 మంది ఆశావర్కర్లు నిత్యం వేలాది మంది ప్రజలకు వైద్యసేవలందిస్తున్నారు. ఫ్యామిలీ డాక్టర్ పేరుతో 104 వాహనం ద్వారా ఒక డాక్టర్, స్టాఫ్‌నర్సు, ఒక ఏఎన్‌ఎం, ఫార్మసిస్ట్ ఇంటి వద్దకే వెళ్లి సేవలందించడంపై దీర్ఘకాలిక జబ్బుల బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



రూ.27.40 కోట్లతో రోడ్లు, డ్రైయిన్లు

సంతనూతలపాడు నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో ఎన్ఆర్‌ఈజీఎస్, డీఎంఎఫ్, మండల పరిషత్ గ్రాంట్లు రూ.18.5 కోట్లతో రోడ్లు నిర్మించారు. వాటిలో ఆర్ అండ్‌బీ, పంచాయతీరాజ్, గ్రామీణ రోడ్లు ఉన్నాయి.నియోజకవర్గంలో జనరల్ ఫండ్స్, డీఎంఎఫ్, ఎన్ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.8.91 కోట్లతో సైడు కాలువలు నిర్మించారు. చీమకుర్తి మున్సిపాలిటీలో దాదాపు రూ.కోటి, రూరల్ మండలంలో మరో రూ.2 కోట్లతో డ్రెయినేజీ నిర్మాణాలు చేపట్టారు. సంతనూతలపాడు మండలంలో రూ.3 కోట్లతో, మద్దిపాడు మండలంలో రూ.1.74 కోట్లతో, నాగులుప్పలపాడు మండలంలో రూ.1.17 కోట్లతో సైడు కాలువలు నిర్మించడంతో మురుగు సమస్య తీరిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చెంతనే సుపరిపాలన

నియోజకవర్గంలోని చీమకుర్తి, మద్దిపాడు, నాగులుప్పలపాడు, సంతనూతలపాడు మండలాల్లో మొత్తం 84 గ్రామ/వార్డు సచివాలయాలు ప్రజలకు సేవలందిస్తున్నాయి. చీమకుర్తి, పేర్నమిట్ట అర్బన్ పరిధిలో వార్డు సచివాలయాలు 14 మినహా 70 గ్రామ సచివాలయాలకు రూ.28 కోట్లు కేటాయించారు. ప్రజలు మండల కేంద్రాల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా సచివాయల స్థాయిలోనే 534 రకాల సేవలందిస్తుండటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నాడు–నేడుతో మారిన పాఠశాలల రూపు



మద్దిపాడు పైపాలెం పాఠశాలలోని డిజిటల్ బోధన

శిథిల భవనాలు, ముట్టుకుంటే రాలిపోయే గోడ పెచ్చులు, ఉన్నట్టుండి పడే శ్లాబ్ సీలింగ్, తాగేందుకు నీరుండదు, కూర్చునేందుకు గోనెపట్టలు, నాపరాళ్లు.. ఇదీ గత ప్రభుత్వంలో పాఠశాలల దుస్థితి. ప్రస్తుతం పాఠశాలలన్నీ కొత్త రూపు సంతరించుకున్నాయి. నాడు–నేడు ఫేజ్–1, 2 కింద సంతనూతలపాడు నియోజకవర్గంలోని 225 పాఠశాలల ముఖచిత్రమే మారింది. ఫేజ్–1లో రూ.22.4 కోట్లతో 102 పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించారు. ఫేజ్–2లో మరో 123 పాఠశాలల్లో రూ.40.89 కోట్లతో అదనపు తరగతి గదులు, బెంచీలు, తాగునీరు, వాష్‌రూమ్‌లు, అహ్లాదకరమైన చిత్రాలు, గ్రానైట్ టైల్స్ తదితర సదుపాయాలు కల్పించారు.



చీమకుర్తి గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో వసతులు ఇలా..

రూ.9.40 కోట్లతో గుండ్లకమ్మ గేట్ల మరమ్మతులు

గుండ్లకమ్మ ప్రాజెక్టుకు సకాలంలో మరమ్మతులు చేయకుండా గత ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కొద్ది నెలల క్రితం 3వ గేట్ గడ్డర్ కొట్టుకుపోవడంతో సీఎం వైఎస్ జగన్ రూ.9.40 కోట్లు మంజూరు చేశారు. వాస్తవానికి టీడీపీ పాలనలో గేట్ల మరమ్మతులకు రూ.3 కోట్లు మంజూరు చేయగా ఆ పార్టీ నేతలు పార్కుల సుందరీకరణకు వినియోగించి తమ తప్పేమీ లేదని చెప్పడం విమర్శలకు తావిచ్చింది.



గుండ్లకమ్మ ప్రాజెక్ట్



నాగులుప్పలపాడు : అమ్మనబ్రోలు-పమిడిపాడు బీటీ రోడ్డు

సంతనూతలపాడు నియోజకవర్గంలోని సంక్షేమ పథకాల లబ్ధి వివరాలు

పథకం	లబ్ధిదారులు	లబ్ధి(కోట్లలో)
వైఎస్సార్ చేయూత	28,434	213.25
వైఎస్సార్ పెన్షన్ కానుక	51,672	930.09
జగనన్న అమ్మ ఒడి	69,490	521.17
వైఎస్సార్ ఆసరా	74,451	1.24
వైఎస్సార్ రైతు భరోసా	18,900	127.57
ఇంటి నిర్మాణానికి	2,477	44.58
వైఎస్సార్ సున్నా వడ్డీ	52,899	1.26
వైఎస్సార్ కాపునేస్తం	4,566	34.24
ఉచిత పంటల బీమ	5,434	1.01
జగనన్న విద్యాదీవెన	8,799	52.79
జగనన్న వసతి దీవెన	8,456	50.73
వైఎస్సార్ నేతన్న హస్తం	453	1.13
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	4,343	1.36
వైఎస్సార్ బీమా	58,454	0.98
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	4,899	4.21
వైఎస్సార్ వాహన మిత్ర	2,999	14.99
సున్నా వడ్డీ రుణాలు	5,676	1.23
మొత్తం	4,02,402	2001.83
ఇతర పథకాలు		
జగనన్న చేదోడు	2,990	14.95
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	1,290	11.46
తెల్లరేషన్ కార్డులకు కోవిడ్ సాయం	49,887	6.15
మత్స్యకార భరోసా	14	0.07
అగ్రిగోల్డ్	2,323	0.16
వైఎస్సార్ లా నేస్తం	12	0.03
కల్యాణ మస్తు, షాదీతోఫా	29	0.04
అర్చకులు/ఇమాంలు/పాస్టర్‌లకు	118	0.05
విదేశీ విద్యా దీవెన	18	004.50
మొత్తం	56,681	37.41
నాన్ డీబీటీ		
జగనన్న తోడు	8,399	41.95
సంపూర్ణ పోషణ	23,898	2.14
జగనన్న గోరుముద్ద	3,789	22.26
జగనన్న విద్యాకానుక	75,444	12.25
ఇళ్ళ స్థలాల భూసేకరణ పరిహారం	8,234	4.89
మొత్తం	1,19,764	83.49